వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

ఓల్డ్‌బోయిన్‌పల్లి: అయ్యప్ప దేవాయ నమ: అభయ స్వరూపాయ నమ: అంటూ భక్త బృందం ఆలపించిన అయ్యప్ప సంకీర్తనలతో మహా పడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని శాంతినికేతన్ కాలనీలో రామన్ కోల్ ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, మల్లేష్‌యాదవ్, పిట్ల రాజు, బుర్రి యాదగిరి, సాయి, ఉమా పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



మూసాపేట: గత కొన్ని రోజుల నుంచి చలి తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మంగళవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ సలీం ఆయన మిత్ర బృందంతో కలిసి పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు

మూసాపేట: విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఉన్నా లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. ఆస్మాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భవిష్యత్ కెరియర్ గురించి మంగళవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఎలా మార్చుకోవాలి, ఏ కోర్సు చదివితే ఉపాధి అవకాశాలు ఉంటాయి అనే అంశాలపై విద్యార్థులతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్మాన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కృష్ణవేణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ నివాసితులు మధుగౌడ్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యుడికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బాషిపాక యాదగిరి, నాయకులు మల్లేష్, వినయ్ పాల్గొన్నారు.

ఎదురెదురుగా బైకులు ఢీకొని ఒకరి మృతి

కేపీహెచ్‌బీకాలనీ: ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీకొనగా ఒకరు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన మున్నంగి మధుసూదన్ పవన్‌కుమార్ రెడ్డి (26) కేపీహెచ్‌బీ కాలనీలోని హాస్టల్‌లో ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో శ్రీలా పార్కు రోడ్డు నుంచి గోకుల్ ప్లాట్స్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. అదే సమయంలో గోకుల్ ప్లాట్స్ నుంచి శ్రీలా పార్కు వైపు ఎదురుగా వస్తున్న మరో గుర్తు తెలియని ద్విచక్ర వాహనదారుడు అతి వేగంగా వచ్చి పవన్ కుమార్ రెడ్డి వాహనాన్ని ఢీకొట్టి పారిపోయాడు. తీవ్రగాయాలైన పవన్‌కుమార్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలు సుకున్న మృతుడి తల్లి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి ..

జీడిమెట్ల: రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆటో ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలై మృతిచెందిన ఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ శ్రీనివాస్‌నగర్‌కు చెందిన చంద్రమౌళి (60) మంగళవారం ఉదయం 5 గంటలకు వాకింగ్‌కోసం బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో చింతల్‌బస్టాప్ వద్ద రోడ్డు దాటుతుండగా చింతల్ నుంచి షాపూర్‌వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చంద్రమౌళి తలకు తీవ్రగాయాలయ్యాయి విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు వెంటనే షాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కుమారుడు రవితేజ ఫిర్యాదు మేరకు పోలీసులు ఆటో డ్రైవర్ నరేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులను విడుదల చేయాలి

- లగచర్ల అన్నదాతలకు బేడీలు వేయడంపై భగ్గుమన్న బీఆర్‌ఎస్
- అంబేడ్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందజేసి నిరసన



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బాబూరావు తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధి హస్మత్‌పేట చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి, వారికి బేడీలు వేయడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, మేకల హరినాథ్, సయ్యద్ ఏజాజ్, గడ్డం నర్సింగ్‌రావు, ఉదయ్‌యాదవ్, కర్రె జంగయ్య, సత్యనారాయణ, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, వాసుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, ఖాదీర్, మిరాజ్, శశికళ, మంజుల, కమల, పద్మ, శాలిని, ఉమా తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న కార్పొరేటర్‌లు సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, బీఆర్‌ఎస్ శ్రేణులు

అక్రమ కేసులు సరికాదు

ఆల్విన్‌కాలనీ: లగచర్ల రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి వారిని దేశద్రోహులుగా చూస్తున్నారని కార్పొరేటర్ రోజాదేవి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె రిక్షా పుల్లర్స్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులపై కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, ప్రవీణ్, పర్వతాల సతీష్ కుమార్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద..

మూసాపేట: లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని నిరసిస్తూ కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు బాబూరావు, తూము శ్రావణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేష్ చౌదరి, రాజేష్ రాయ్, పవన్ కుమార్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, బొట్టు విష్ణు, రమణ, భాస్కర్‌రావు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మహంకాళి నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనలో పాల్గొన్న నాయకులు

మహంకాళి నగర్‌లో..

ఆల్విన్‌కాలనీ: మహంకాళి నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీలో లగచర్ల రైతుల గురించి మాట్లాడే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో రైతులను విడుదల చేసే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు, రాములు గౌడ్, రామస్వామి, సాయిగౌడ్, రమేష్ రావు, నాగేశ్వరరావు, జనార్దన్ రావు, కర్ణాటక రాజు, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



రిక్షాపుల్లర్స్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి తదితరులు



హస్మత్‌పేట చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న కార్పొరేటర్, బీఆర్‌ఎస్ నాయకులు

ప్రజల కోసం పోరాడేది సీపీఐనే

జగద్గిరిగుట్ట: ప్రజా సంక్షేమానికి పాటుపడేది సీపీఐ మాత్రమేనని నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. జగద్గిరిగుట్ట శాఖ పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సందర్భంగా శాఖ సభ్యులకు సభ్యత్వ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యదర్శి సహదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా పార్టీలు వారికి నాయకత్వం లేక పెట్టుబడిదారుల కోసం పని చేస్తున్నాయని, కానీ కమ్యూనిస్టులు మాత్రం పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనుక్షణం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జానకీరాం, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సభ్యులు నగేశ్ చారి, సోమయ్య, సామెల్, రవి, నర్సింహరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు దీక్షలు

సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. వినూత్నంగా చేపడుతున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు చాయ్ కప్పులతో నిరసన వ్యక్తం చేశారు. వీరి దీక్షలకు టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు తిరుమలేష్, తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, జిల్లా నాయకుడు లక్ష్మయ్య, తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ డా. వేణు సంఘీభావం తెలిపారు. దీక్షల్లో సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు ఫణి, దేదీప్య, ఇంద్ర, క్రిష్ణ, సుధారాణి, సత్యనారాయణ పాల్గొన్నారు.





ఆకట్టుకుంటున్న ఆలిండియా క్రాఫ్ట్ మేళా

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా క్రాఫ్ట్ మేళాలో సందర్శకులు పలు ఉత్పత్తు లను కొనుగోలు చేస్తున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం శాంతి చంద్రిక వరవీణా మ్యూజిక్ అకాడమీ బృందం స్వరాంజలి అందరిని ఆకట్టుకుంది. చంద్రశేఖర్ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో సందర్శకులను ఆకట్టుకున్నారు. ఇందులో గజవదన, శివాష్టకం, కామాక్షిస్తుతి, బాలగోపాల, తరంగం, చంద్రశేఖరం, తక్కువేమి మనకు, మరకతమణిమయ, తదితర అంశాలను కళాకారులు ఐశ్వర్య, భావన, మేఘన, హరిప్రియ, హర్షిని, ప్రీతిక, శ్రీవిద్య, సౌమ్య, మనస్వీ తదితరులు ప్రదర్శించారు.



ట్రావెల్స్ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

మూసాపేట: డ్యూటీ ముగించుకొని ఇంటికి స్కూటీపై వెళ్తున్న ఓ వృద్ధుడిని వేగంగా వచ్చిన ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. అల్వాల్‌కు చెందిన నారాయణ్ అనిల్‌కుమార్ (59) కేపీహెచ్‌బీ కాలనీలోని టెంపుల్ బస్టాప్ వద్ద పని చేస్తుంటాడు. సోమవారం రాత్రి 10.30 గంటలకు పని ముగించుకొని స్కూటీపై ఇంటికి వెళ్తున్న క్రమంలో కూకట్‌పల్లి మెట్రో పిల్లర్ 16 వద్ద ఎదురుగా వచ్చిన కాకతీయ ట్రావెల్స్ బస్ స్కూటీని ఢీ కొట్టింది. అంతటితో ఆగకుండా మరో మూడు కార్లను కూడా ఢీ కొట్టింది. స్కూటీపై వెళ్తున్న అనిల్ కుమార్ కింద పడి గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడి కూతురు ప్రీతి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

22న సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ

పంజగుట్ట: దేశంలో 85శాతం హిందువులను ఏకం చేయడానికి అఖండ భారత్ స్థాపనకు ఈనెల 22వ తేదీన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో 'సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ' నిర్వహిస్తున్నట్లు మహాదేవ మఠం వ్యవస్థాపకులు మహాదేవ్ స్వామీజీ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ కరపత్రాన్ని వీర ధర్మజస్వామి, తెలంగాణ జంగమ సమాజం అధ్యక్షులు ఆర్. విశ్వేశ్వరయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఠం, సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం నాదేశం ..నా ధర్మం,సనాతనం మా లక్ష్యం అనే నినాదంతో సాగుతుందన్నారు. కార్యక్రమానికి 108 మంది పీఠాధిపతులు, ధార్మిక సంఘాల పెద్దలు, కులసంఘాలు హాజరవుతున్నాయని తెలిపారు. యావత్ హిందూ సమాజం వారి కుటుంబాలతో కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

బాలుడిపై వీధి కుక్క దాడి

సుభాష్‌నగర్: ట్యూషన్‌కి వెళ్లి వస్తుండగా బాలుడుపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన కొంపల్లి మున్సిపల్ పరిధి ధూలపల్లిలో జరిగింది. ధూలపల్లి నక్షత్ర ఎన్‌క్లేవ్ చెందిన మలిగే సుధాకర్ కుమారుడు మలిగే ధన్విన్ (10) సోమవారం రాత్రి 7 గంటలకు ట్యూషన్‌కి వెళ్లి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో వీధి కుక్క దాడి చేసి కాళ్లు, చేతులకు తీవ్రంగా గాయపర్చింది. వెంటనే బాలుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం.. వివరాలు నమోదు చేసుకోవాలి

పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఇల్లు లేని ప్రతి పేదవారు ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. 500 మందికి ఒక సర్వేయర్ ఉంటారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫొటో తీసి యాప్‌లో నమోదు చేస్తారన్నారు. ప్రజా పాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఏ దశలోనూ లబ్ధిదారులకు ఇబ్బంది కలగవద్దని, ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఆల్విన్‌కాలనీ: పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బత్తిని వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షుడు తుమ్మల రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ మారోజు కుమార చారి, జాయింట్ సెక్రటరీ పంటకాపు రఘు, ట్రెజరర్ కొత్త లక్ష్మి, అడ్వైజర్‌లు యాదవరెడ్డి, నర్సింగ్‌రావు, భీష్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులు.. నైపుణ్యాభివృద్ధికి సాధకాలు

ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి వీసీ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: సదస్సులు నైపుణ్య అభివృద్ధికి సాధకాలుగా దోహదపడుతాయని జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జి వీసీ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూహెచ్, ఐఐటీ గౌహతి సంయుక్త ఆధ్వర్యంలో 'ఆల్గాల్ పరిశోధనలో పురోగతులు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ సింపోజియం మంగళవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జీవ ఇంధ ఉత్పత్తి, గ్లోబల్ కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గింపు వంటి కీలక సమస్యల పరిష్కారానికి ఆల్గాల్ ఒక ఆశాజనకమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేధోసంపత్తిని, సృజనాత్మక శక్తిని పంచుకునేందుకు అంతర్జాతీయ సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, యూసీఈఎస్‌టీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జి. వెంకట నరసింహా రెడ్డి సింపోజియం ప్రాముఖ్యతను ప్రశంసించారు. సింపోజియం చైర్మన్‌లుగా ఐఐటీ గౌహతీకి చెందిన ప్రొఫెసర్ కౌస్తుభా మోహంతి, సీఎస్ఐఆర్-ఐఐసీటీ హైదరాబాద్‌కు చెందిన డా. ఎస్. వెంకట మోహన్ వ్యవహరించారు. కన్వీనర్‌గా ప్రొఫెసర్ వి. హిమబిందు, జాయింట్ కన్వీనర్‌గా కారుణ్య యూనివర్సిటీకి చెందిన డా. సత్య సుందర్ మోహంతి సేవలందించారు. ఈ సింపోజియంలో 100 మందికి పైగా పీహెచ్‌డీ, మాస్టర్స్ విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనలపై ప్రసంగించారు.



సదస్సులో పాల్గొన్న పీహెచ్‌డీ విద్యార్థులు తదితరులు

గణాంకాలకు ఎంతో ప్రాధాన్యం



కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ యుగంధర్, అజిత్‌కుమార్

సీఆర్‌రావు ఇన్‌స్టిట్యూట్ సీఈఓ డాక్టర్ యుగంధర్

రాయదుర్గం: గణాంకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని సీఆర్‌రావు ఇన్‌స్టిట్యూట్ సీఈఓ డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లోని సీఆర్‌రావు ఇన్‌స్టిట్యూట్‌లో ఎన్ఎస్ఓ, ఎన్ఎస్ఎస్ 80వ రౌండ్ సర్వే, ఏఎస్‌యూఎస్ఈ, సవరించిన పీఎల్ఎఫ్ఎస్ ప్రాంతీయ శిక్షణా శిబిరాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ప్రధానంగా ఆరోగ్య రంగం, ఖర్చు, ప్రభుత్వ ఆరోగ్య బీమా వివరాలను సేకరించేందుకు నిర్వహిస్తారన్నారు. నాలుగురోజుల పాటు జరిగే ఈ శిక్షణ నైపుణ్యాన్ని పెంచుతుందన్నారు. ఎన్ఎస్ఓ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అజిత్‌కుమార్ మాట్లాడుతూ సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఈ సర్వే డేటా ముఖ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శివపార్వతీ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు జయరామ్, కేవీ స్వామి, సీనియర్, జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం నుంచి 150 మంది ఫీల్డ్ ఎన్యూమరేటర్లు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాస్త్ర, గణాంకాల విభాగం సభ్యులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

బీజేపీ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ మల్లారెడ్డి

దుండిగల్: బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు మరింత కృషి చేయాలని మేడ్చల్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. భౌరంపేట్‌లో పోలింగ్ బూత్‌ల అధ్యక్షులను మంగళవారం నియమించారు. 39వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా మాధవరెడ్డి, 40వ బూత్ అధ్యక్షుడిగా అవినాష్‌రెడ్డి, 41వ బూత్ అధ్యక్షుడిగా పోలీస్ రణదీప్‌రెడ్డి, 42వ బూత్ అధ్యక్షుడిగా తలారి బాలకృష్ణముదిరాజ్, 43వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా గడిల రవీందర్‌ముదిరాజ్, 44వ బూత్ అధ్యక్షుడిగా నాచారం దశరథ్‌యాదవ్, 45 బూత్ అధ్యక్షుడిగా ఎలిమినేటి కరుణాకర్‌రెడ్డి, 46 బూత్ అధ్యక్షుడిగా గొటికే శివకుమార్, 47వ బూత్ అధ్యక్షుడిగా అందే అశోక్, 48వ బూత్ అధ్యక్షుడిగా క్యాసారం గణేశ్‌ను నియమించి వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నర్సింహాచారి, సీతారాంరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జంగారెడ్డి, సీనియర్ నాయకులు సర్గారి సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్ అధ్యక్షులను సత్కరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి